


# కరపత్రం

SINCE 2014


బుధవారం అక్టోబరు 01 2025 సంపుటి :0 సంచిక :343 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


## త్రివిధ దళాల అద్భుత కలయికకు ఆపరేషన్ సిందూర్ ఉదాహరణ: రాజ్‌నాథ్ సింగ్

త్రివిధ దళాలను ఉద్దేశించి మంగళవారం దిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీల మధ్య సమన్వయం ఎంతో కీలకమన్నారు. మారుతున్న యుద్ధరీతులకు అనుగుణంగా అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని సూచించారు. త్రివిధ దళాల అద్భుత కలయికకు ఆపరేషన్ సిందూర్ ఓ ఉదాహరణ అని చెప్పారు.



2 లో

## ఎయిర్ బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్: మంత్రి లోకేశ్

దిల్లీ: మేకిన్ ఇండియా అమలుకు తొలిసారి దిల్లీలో ఎయిర్‌బస్ బోర్డు సమావేశం జరిగింది. ఈ భేటీకి ఏపీ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. రాష్ట్రానికి రావాలని ఎయిర్‌బస్ ప్రతినిధులను లోకేశ్ ఆహ్వానించారు.



2 లో



# సిఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

### శాలువా కప్పి అభినందించిన రేవంత్ రెడ్డి
### ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి

ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్ వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. ÷నైల్‌లో చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే.

2లో






## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు.. విశేష అలంకరణలో అమ్మవారు

తెలుగు రాష్ట్రాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారు వివిధ అలంకరణల్లో కొలువై భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

## నా జీవితంలో ఎన్నడూ ఇంత బాధ పడలేదు

### కరూర్ తొక్కిసలాటపై విజయ్ ఆవేదన



కరూర్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాట ఘటనపై సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ స్పందించారు.

2 లో

## అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్



దసరా అయినా రూల్స్ తప్పవన్న జిహెచ్ఎంసి కమిషనర్

2 లో

# వినూత్న నిరసన..

### కాంగ్రెస్ 'బాకీ కార్డు' విడుదల చేసిన మాజీ మంత్రి హరీశ్‌రావు

**రాష్ట్రంలో ఏ పల్లెకు వెళ్లినా గుంతల రోడ్లే దర్శనమిస్తున్నాయని.**



రోడ్లు వేయకుండా ఫ్యూచర్‌సిటీకి ఆరులేన్ల రహదారికి శంకుస్థాపన చేయటం విడ్డూరంగా ఉందని మాజీమంత్రి, భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత హరీశ్‌రావు మండిపడ్డారు. ఆరుగ్యారంటీలకు టాటా చెప్పిన రేవంత్‌రెడ్డి విలువైన భూములను విక్రయిస్తూ లంకె బిందెల వేట సాగిస్తున్నారని విమర్శించారు. మార్పు.. మార్పు అంటూ రాష్ట్ర ప్రజలను ఏమార్చారని మండిపడ్డారు.

2లో




బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడుతుంది. దసరా రోజు అంటే 2025, అక్టోబర్ 2వ తేదీన ఈ వాయుగుండం.. పశ్చిమ ప్రాంతంలో అంటే.. ఒడిశా, ఏపీ సరిహద్దుల్లో ఈ వాయుగుండం కేంద్రీకృతం అవుతుంది. ప్రస్తుతం అల్పపీడనంగా ఇది.. మరో 48 గంటల్లో బలపడి వాయుగుండంగా మారుతుంది. ఇది తుఫాన్ గా మారే అవకాశం లేదని.. ఒడిశా, ఏపీ సరిహద్దుల్లోనే వాయుగుండంగా తీరం దాటనుందని స్పష్టం చేసింది వాతావరణ శాఖ. ఈ వాయుగుండం ప్రభావంతో.. ఏపీలోని ఉత్తరాంధ్ర, కోస్తా, విజయవాడ, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడనున్నట్లు వెల్లడించింది వాతావరణ శాఖ. అక్టోబర్ 5వ తేదీ వరకు మోస్తరు వర్షాలు పడతాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది వెదర్ డిపార్ట్ మెంట్.

2లో

## వీఐపీలూ.. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ను

# ప్రమోట్ చేయొద్దు:

### హైదరాబాద్ నూతన సీపీ సజ్జనార్

హైదరాబాద్:
నగరంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ అన్నారు. నగర నూతన సీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.



2 లో

## ఎవరిని మోసం చేయడం కోసం ఎన్నికల షెడ్యూల్:

### ఎంపీ ఈటల రాజేందర్

2 లో

## చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు

తాజాగా మరో రూ.1420 పెరుగుదల
లక్షా 61వేలకు చేరిన కిలో వెండి

2 లో

## డీలక్స్ బస్సులో ఫ్రీ టికెట్ కోసం మహిళ గలాటా

కండక్టర్ నిరాకరణతో బస్సుకు అడ్డంగా పడుకుని హల్‌చల్

2 లో

# చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి

2025 దసరా, దీపావళి పండుగల వేళ బంగారం కొనుగోలుదారులకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. పండుగ వేళ పసిడి ధరలు భారీగా పరుగులు పెడుతున్నాయి. మొన్నటి వరకు వందల్లో పెరిగిన గోల్డ్ రేట్స్.. ఇప్పుడు వేలల్లో పెరుగుతోంది. వరుసగా రెండో రోజు వెయ్యిగా పైగా పెరిగింది. నిన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1410 పెరగగా.. ఈరోజు రూ.1420 పెరిగింది. అలానే 22 క్యారెట్లపై రూ.1300, రూ.1300 పెరిగింది. దీంతో పసిడి ధర ఆల్‌టైమ్ రికార్డులను నమోదు చేస్తోంది. బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,08,450గా.. 24 క్యారెట్ల ధర రూ.1,18,310గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో ఇవే ధరలు కొనాగుతున్నాయి. తులం 50 వేలు ఉన్నప్పుడు ఎక్కువ ధర అనుకున్నారు. ఇప్పుడు ఏకంగా లక్ష 20 వేలకు చేరువైంది. ఇంకొన్నిరోజులు గడిస్తే సామాన్య జనాలు బంగారం గురించి మర్చిపోవాలేమో అని అనిపిస్తోంది. బంగారం పెరుగుల ఇలానే ఉంటుందని ఇటీవల నిపుణులు చెప్పారు. మరికొన్ని నెలల్లో రెండు లక్షల రూపాయలకు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు. బంగారంతో పాటు వెండి ధర కూడా భారీ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా ఈ 10 రో ఓజుల్లో ఏకంగా 16 వేలు పెరిగింది. ఈ రెండు రోజుల్లో వరుసగా వెయ్యి పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,51,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ఒక లక్ష 61 వేలుగా నమోదైంది. ధంతేరాస్, దీపావళి సీజన్‌లో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయి. పండుగ సీజన్‌లో బంగారం, వెండి ధరలు ఇంతలా పెరిగిపోతుండటం సామాన్యులను కలవరపరుస్తోంది. ప్రపంచంలో ఆర్థిక పరిస్థితులు, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్ధాలు, రూపాయి విలువ, ఫెడ్ వడ్డీ రేట్లు, సెంట్రల్ బ్యాంకు బంగారం రిజర్వులు.. పలు కారణాల వల్ల గోల్డ్ అండ్ సిల్వర్ రేట్స్ ప్రభావితం అవుతాయన్న విషయం తెలిసిందే.

# డీలక్స్ బస్సులో ఫ్రీ టికెట్ కోసం మహిళ గలాటాా

మొదటిపేజీ తరువాయి

డీలక్స్ బస్సు ఎక్కిన మహిళ తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలంటూ హల్ చల్ చేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది. లక్ష్మీ దేవిపల్లి మండలం శేషగిరినగర్ పంచాయతీకి చెందిన బోయ చిట్టి (36) కొత్త గూడెం బస్టాండ్లో ఖమ్మం వెళ్లే డీలక్స్ బస్సు ఎక్కింది. ఆధార్ కార్డు చూపుతూ తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలని కండక్టర్ ను అడిగింది. అయితే ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనే మహిళలకు ఫ్రీ టికెట్ ఇస్తారని, డీలక్స్ లో ఉచిత ప్రయాణం లేదని కండక్ట ర్ ఆమెకు చెప్పాడు.

అయినా వినకుండా తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలని ఆమె కండక్టర్ తో వాదనకు దిగింది. దాంతో కండక్టర్ చిట్టిని చుంచుపల్లి మండలం విద్యానగర్ లో బస్సు నుంచి కిందికి దించాడు. దాంతో తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసినమహిళ బస్సుకు అడ్డుగా పడుకొని హల్ చల్ చేసింది. బస్సు కండక్టర్, తోటి ప్రయాణికులు చెప్పినా వినక పోవడంతో కండక్టర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడికి చేరుకొని మహిళకు నచ్చజెప్పి పంపించారు. మహిళా ప్రయాణికురాలు బస్సుకు అడ్డంగా కూర్చోవడంతో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# సిఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ÷నైల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4





సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్ ÷నైల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది. ÷నైల్‌లో అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

# నా జీవితంలో ఎన్నడూ ఇంత బాధ పడలేదు

మొదటిపేజీ తరువాయి

తన జీవితంలో అలాంటి ఘటనను ఎన్నడూ ఎదుర్కోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తమవైపు ఎలాంటి తప్పు లేకపోయినా ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారని వ్యాఖ్యానించారు. "నా జీవితంలో ఇలాంటి బాధ ఎన్నడూ పడలేదు. నా హృదయం బాధతో విలవిల్లాడుతోంది. ప్రచారంలో నన్ను చూసేందుకు జనం వచ్చారు. నాపై వారు చూపుతున్న ప్రేమకు నేను ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటాను. అలాగే వారి భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు. రాజకీయాలను పక్కనపెట్టి ప్రజలకు సురక్షితమైన ప్రాంతంలో సభ జరగాలనే నేను కోరుకున్నాను. అదే విషయమై పోలీసు శాఖను అభ్యర్థించాను. కానీ జరగకూడనిది జరిగింది. అంతకుముందు మేం ఐదు జిల్లాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించాం. కానీ ఒక్క కరూర్‌లోనే ఎందుకు ఇలా జరిగింది. ప్రజలకు నిజం తెలుసు. వారంతా చూస్తున్నారు. నేను కూడా మనిషినే. ఉద్రిక్త పరిస్థితులకు దారితీస్తుందనే నేను అక్కడ పర్యటించలేదు. త్వరలోనే వారిని కలుస్తా. కరూర్ ప్రజలు నిజాలు మాట్లాడినప్పుడు దేవుడే అలా మాట్లాడిస్తున్నట్లు అనిపించింది. త్వరలో అన్ని నిజాలు బయటకువస్తాయి. మేం ఎలాంటి తప్పులు చేయకపోయినా.. పార్టీ నాయకులు, స్నేహితులు, సోషల్ మీడియా యూజర్ల పేర్లను ఎఫ్‌ఐఆర్‌లో చేర్చారు" అని తన వీడియో సందేశంలో పేర్కొన్నారు.

అలాగే ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై విమర్శలు ఎక్కుపెట్టారు. "సీఎం సర్.. మీరు నాపై కక్ష తీర్చుకోవాలంటే..నన్ను ఏదైనా చేయండి.నేను ఇంట్లో కానీ, ఆఫీస్‌లో కానీ ఉంటాను. నా ప్రజల జోలికి వెళ్లకండి. నేనేం తప్పు చేయలేదు. నా రాజకీయ జీవితం మరింత ఉత్సాహంతో కొనసాగుతుంది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం రాత్రి కరూర్‌లో విజయ్ ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ సభలో విజయ్ ప్రసంగిస్తుండగా కొందరు ఒక్కసారిగా ఆయనకు సమీపానికి వచ్చేందుకు ప్రయత్నించారు. దాంతో తొక్కిసలాట జరిగింది. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం రావాల్సిన విజయ్.. ఆరు గంటలు ఆలస్యంగా కరూర్‌కు చేరుకోవడం, ఊహించిన దానికంటే ఎక్కువ మంది ప్రజలు సభలో పాల్గొనడమే ఈ ఘటనకు కారణాలుగా తెలుస్తోంది. తొక్కిసలాటపై దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

# వినూత్న నిరసన..

## కాంగ్రెస్ 'బాకీ కార్డు' విడుదల చేసిన మాజీ మంత్రి హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేసిన అనంతరం ఆయన ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలవుతున్నా ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. మాటిమాటికీ మహిళలను కోటీశ్వరులను చేస్తానంటూ మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో మోసపోని వర్గమంటూ లేదని విమర్శించారు. తెలంగాణలో ఆరుగ్యారంటీలు అమలు చేస్తున్నామంటూ బిహార్ ప్రజలను కూడా రాహుల్‌గాంధీ మోసం చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతీరైతుకు రూ.75 వేలు, ప్రతీ మహిళకు రూ.44 వేలు కాంగ్రెస్ బాకీ పడిందన్నారు.

అధికారంలోకి వచ్చి 22 నెలలువుతున్నా ఒక్క హామీని నెరవేర్చలేదని, అదే విషయాన్ని కాంగ్రెస్ బాకీ కార్డు రూపంలో ఎండగడతామన్నారు. రానున్న రోజుల్లో ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పార్టీకి ఉరితాడు కాబోతుందన్నారు. ఇందుకోసం భారాస నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని, పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా ప్రతీఇంటికీ ఈ కార్డును అందజేసి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను వివరించాలన్నారు. కార్డుపై ప్రతి ఇంట్లో చర్చ జరగాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లడగటానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు. ఒక్కొక్కరికీ ఎంత బాకీ పడ్డారో ఇచ్చాకే కాంగ్రెస్ నాయకులు ఓట్లడగాలన్నారు.

# ఎవరిని మోసం చేయడం కోసం ఎన్నికల షెడ్యూల్:

మొదటిపేజీ తరువాయి



కమలాపూర్: ఎవరిని మోసం చేయడం కోసం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. కోర్టులో చెల్లదని తెలిసికూడా బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించి.. గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లోని ఆయన నివాసంలో భాజపా శ్రేణులతో ఈటల సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బిహార్, మహారాష్ట్రలో రిజర్వేషన్లపై నమోదైన పలు కేసులను సుప్రీం కోర్టు కొట్టివేసిందన్నారు."ఎవరూ కోర్టుకు వెళ్లొద్దని ముగ్గురు మంత్రులు చెబుతున్నారు. కోర్టుకు వెళ్తే అభ్యంతరం ఏంటని నేను ప్రశ్నిస్తున్నా. ఎన్నికల్లో ఓటు కోసం డబ్బులు ఖర్చుపెట్టొద్దని రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెబుతోంది. నల్గొండ జిల్లాలోని గిరిజన తండాల్లో బీసీలు లేకున్నా.. రిజర్వేషన్ ప్రకటించారు. మా పార్టీ తరఫున శాసనసభలో, కౌన్సిల్‌లో పూర్తి మద్దతిచ్చాం. అనుభవం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. మా మీద అనవసరంగా బురద చల్లొద్దు" అని ఈటల అన్నారు

# విషాదం మిగిల్చిన విహారం.. నాగార్జునసాగర్‌లో విద్యార్థి గల్లంతు



నాగార్జునసాగర్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ఆంజనేయస్వామి పుష్కర్ ఘాట్ వద్ద కృష్ణా నదిలో విద్యార్థి గల్లంతయ్యాడు. హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన ఆరుగురు విద్యార్థులు విహారయాత్ర నిమిత్తం నాగార్జునసాగర్‌కు వెళ్లారు. పుష్కర్ ఘాట్ వద్ద సరదాగా ఫొటోలు దిగుతుండగా ప్రమాదవశాత్తు చాణిక్య (18) నదిలో పడి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం గల్లంతైన విద్యార్థి కోసం గాలింపు చర్యలు చేపట్టింది.

# త్రివిధ దళాల అద్భుత కలయికకు ఆపరేషన్ సిందూర్ ఉదాహరణ: రాజ్‌నాథ్ సింగ్

మొదటిపేజీ తరువాయి

"మన సాయుధ దళాలు ఎన్నో సంవత్సరాల అనుభవంతో ఆడిట్ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి. ప్రస్తుతకాలంలో అవన్నీ అనుసంధానమై ఉండటం ముఖ్యం. విడివిడిగా పనిచేయడం వల్ల నిర్ణయం తీసుకోవడం సవాలుగా మారుతుంది. ఒక సమగ్ర వ్యవస్థ సైన్యం విశ్వాసాన్ని పెంచుతుంది. నేటి ప్రపంచంలో మనం సైబర్ దాడులు, సమాచార యుద్ధ ముప్పును ఎదుర్కొంటున్నాం. దాంతో త్రివిధ దళాల పనిని సమన్వయం చేసే వ్యవస్థను మనం అభివృద్ధి చేసుకోవాలి. అందుకోసం రక్షణశాఖ నుంచి సాధ్యమైన మద్దతు లభిస్తుంది. అలాగే చర్చలు ఉండాలి. ఆ చర్చల వేళ నాయకత్వ పాత్ర చాలా ముఖ్యమైంది. ఈ సంస్కరణలు ఎందుకు అవసరమో ప్రతి అడుగులోనూ స్పష్టంచేయాల్సి ఉంటుంది. ప్రతి సంస్కరణ ప్రాధాన్యాన్ని ఉద్యోగి అర్థం చేసుకున్నప్పుడే అది విజయవంతమవుతుంది. ఇతర దేశాల నుంచి ఉత్తమ పద్ధతులను మనం అందిపుచ్చుకోవచ్చు. అదే సమయంలో ప్రతి దేశానికి కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఉంటాయి. వాటి ఆధారంగానే పరిష్కారాలు ఉండాలి" అని మంత్రి వెల్లడించారు.

# ఎయిర్ బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్: మంత్రి లోకేశ్

మొదటిపేజీ తరువాయి

ఏపీలో ప్రపంచస్థాయి ఏరో స్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వీఐపీలూ.. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేయొద్దు:

మొదటిపేజీ తరువాయి

"దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం హైదరాబాద్. ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య డ్రగ్స్. దీనిపై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం. అవసరమైతే మరింత సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకుంటాం. నగరంలో సైబర్ నేరాలు అరికట్టేందుకు అనేక చర్యలు చేపట్టాం. కేటుగాళ్లు ఎక్కువగా వృద్ధులను టార్గెట్ చేసి మోసం చేస్తున్నారు. సైబర్ నేరాలపై అవగాహన, అప్రమత్తత లేక అనేక మంది నష్టపోతున్నారు. వీటిపై నగర ప్రజలంతా అవగాహన పెంచుకోవాలి. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో వచ్చే కాల్స్‌పై జాగ్రత్తగా ఉండాలి.

హైదరాబాద్‌లో నేరాల కట్టడికి అనేక చర్యలు చేపడతాం. ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల యువత బాగా చెడిపోతోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌నకు ప్రమోషన్ చేయవద్దని వీఐపీలను కోరుతున్నా. డిజిటల్ అరెస్టుల పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మవద్దు. అరుదైన వ్యాధులకు ఔషధాలు అంటూ చేసే మోసాలూ పెరుగుతున్నాయి. ఆన్‌లైన్ మోసాలు చేసేవారిపై ప్రత్యేక నిఘా ఉంటుంది. కల్తీ ఆహారంపై ప్రతేక దృష్టి పెడతాం, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తాం. మార్కెట్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేసి కల్తీ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటాం.

నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారింది. ఏటా లక్షల్లో కొత్త వాహనాలు వస్తున్నాయి. జీఎస్టీ తగ్గించాక వాహనాల కొనుగోళ్లు బాగా పెరిగాయి. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు తగ్గించేందుకు కృషి చేస్తాం. ట్రాఫిక్ వల్ల సమయం వృథా మాత్రమే కాదు.. ఆరోగ్యమూ పాడవుతుంది. మద్యం తాగి రోడ్లపైకి వాహనాలతో వస్తే వదిలేది లేదు. వాళ్లను రోడ్ టెర్రరిస్టులుగా భావిస్తాం. ఇక చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. మహిళల జోలికి వస్తే సీరియస్‌గా తీసుకుంటాం" అని సజ్జనార్ హెచ్చరించారు.

# దసరా రోజు బంగాళాఖాతంలో వాయుగుండం

మొదటిపేజీ తరువాయి

బంగాళాఖాతంలోని వాయుగుండం ప్రభావం తెలంగాణపైనా ఉంటుందని.. ఇది స్వల్పంగానే ఉంటుందని.. ఉత్తర తెలంగాణలో మోస్తరు వర్షాలు పడతాయని ఏపీ వాతావరణ శాఖ వెల్లడించింది.

**రానున్న మూడురోజులు వాతావరణం:**

తెలంగాణవ్యాప్తంగా ఇవాళ, రేపు, ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది వాతావరణ శాఖ.రానున్న మూడురోజుల పాటు పలు జిల్లాల్లో 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలితో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది వాతావరణ శాఖ.

వర్షాలు కురిసే ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అవసరమైతేనే బయటికి వెళ్లాలని సూచించింది వాతావరణ శాఖ. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

మొదటిపేజీ తరువాయి

**దసరా అయినా రూల్స్ తప్పవన్న జిహెచ్‌ఎంసి కమిషనర్**

మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్‌ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్‌ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్‌ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్‌ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

# జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ స్థానిక సంస్థ ఎన్నికల్లో నిలబడి నా అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టి కృషితో ప్రచారాలు నిర్వహించాలి

- ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ప్రచారాలలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి
- వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట సెప్టెంబర్ 30**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం నాడు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి మూడవసారి అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని ఘన విజయాన్ని సాధించిందనికాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి తెలంగాణ రాష్ట్రంలో రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థ ఎన్నికలను నిలువహిస్తున్నటువంటి తరుణంలో రిజర్వేషన్లు ప్రకారం జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుని బాధ్యత ఎంతో ఉన్నదని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషితో తమ పార్టీ నుండి నిలబడినటువంటి అభ్యర్థులను గెలుపు కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన కాలంలో ఎంతో అభివృద్ధి చెందిందని వారు అన్నారు ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తూ స్థానిక సంస్థ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీపై అపోహల ప్రచారాలు చేస్తే నమ్మే అపోహలా లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు లేరని గడిచిన పది సంవత్సరాలలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధి చేసిందో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసునని 10 సంవత్సరాలు సజావుగా చేస్తే మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి ఎలా గెలిపిస్తారని పత్రిక ముఖంగా ప్రతిపక్ష నాయకులను ప్రశ్నిస్తున్నామని వారు తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎంతో అభివృద్ధి పనులను చేస్తామన్న కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చారని నేడు ఆర్టీసీ బస్సులు మహిళలు ఉచితంగా వారి గమ్య స్థానాలకు చేరుకుంటున్నారని గతంలో మహిళలు వారి గమ్యస్థానానికి చేరుకోవాలి అంటే ప్రైవేటు వాహనాలలో ప్రయాణం చేస్తే ఎన్నో ప్రమాదాలకు గురైందని కొన్ని సందర్భాలలో వారి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని నేడు ఆర్టీసీ బస్సులో సుఖవంతంగా ప్రయాణం చేస్తూ వారి గమ్యస్థానాలకు ప్రాణాపాయం లేకుండా చేరుకుంటున్నారని వారు ఉన్నారు రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉన్న వారిని ప్రోత్సహిస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటూ ప్రచారాలలో పాల్గొనాలని వారన్నారు పల్లె సీమలే పట్టుకొమ్మల్లాగా ఉన్న గ్రామాలు అభివృద్ధి చెందాలి అంటే అధికార పార్టీ ఉన్నటువంటి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఎన్నికలలో నిలబడడానికి ఆసక్తి చూపినటువంటి అభ్యర్థులకు టికెట్ ఇవ్వక వేరే అభ్యర్థులకు ఇస్తే అటువంటి అపోల మనస్త పాలు మనసులో పెట్టుకొని ప్రచారాలను మానుకోవద్దని యధావిధిగా కాంగ్రెస్ పార్టీ పరువు ప్రతిష్ట కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త ప్రచారాలలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ , మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి నాల చెరువు శేఖగౌడ్ ఫిషర్మెన్ తలారి మల్లేష్ పోతరాజు కుమార్ దండు భూమయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అమ్మవారి స్మరణలో భవాని దీక్షాపరులు

- భవాని స్వాములకు అన్నప్రసాద వితరణ
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి





**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

గోదావరిఖని జయదుర్గ ఆలయంలో భవాని దీక్ష మాల ధారణ స్వాములకు మంగళవారం విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి,వ్యాల్ల శ్రావ్య హరీష్ రెడ్డి, దంపతులతో కలిసి అన్న ప్రసాదం (బిక్ష) వితరణ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో దసరా, శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని చెడుపై విజయం సాధించిన సందర్భంగా దసరా ఉత్సవాలు జరుపుకుంటారని రామగుండం నియోజకవర్గంలో కూడా రాక్షస పాలన సంహారం జరిగి రాబోయే రోజుల్లో ఘనంగా విజయ గర్వంతో ఉత్సవాలు జరుపుకునేలా అమ్మలగన్న అమ్మ జయ దుర్గ అమ్మవారు ఆశీస్సులు అందజేయాలని కోరారు. అమ్మవారి కంకణదీక్షాపరులు కొప్పుల ఈశ్వర్ అమ్మవారి సేవలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం లో జయ దుర్గ ఆలయాన్ని నిర్మించి ఎంతోమంది భక్తులకు పారిశ్రామిక ప్రాంతంలో భక్తి విరాజిల్లేలా కృషి చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఎంతో భక్తిశ్రద్ధలతో భవాని మాల ధారణ చేసి అమ్మవారి స్మరణలో పాల్గొంటున్న భవాని మాలాధీక్షాపరులకు అన్న ప్రసాదం వితరణ చేయడం అదృష్టంగా భావిస్తానని అన్నారు. జగన్మాత శ్రీ జయ దుర్గ అమ్మవారు ఆశీస్సులు రామగుండం నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ అంతర్గాం జడ్పీటీసీ అముల నారాయణ, మూల విజయ రెడ్డి, జాహిద్ పాషా, సిగిరి రాము, పోలాడి శ్రీనివాస్ రావు, నడిపెల్లి సాయి, వంశీకృష్ణ, పోయిల రవి, కొండా సురేష్, రవీంద్ర చారి, బొడిగె శ్రీనివాస్, యుగంధర్, మొలుగూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బతుకమ్మలకు చీరలు బహుమతి



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని. సోమవారం రాత్రి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25 డివిజన్ చంద్రబాబు కాలనీలో బతుకమ్మ సంబరాల వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో ఉత్తమ బతుకమ్మలకు ఆడపిల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు పెద్దింటి సుజాత మల్లేష్ చీరలను బహుమతిగా అందించారు. అనంతరం ఆమె మాట్లాడారు. సంస్కృతి సాంప్రదాయాలకు నిర్వచనం తెలిపేదే బతుకమ్మ పండుగ అన్నారు. సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని ఆడబిడ్డలు వివిధ పూలతో అలంకరించుకున్న బతుకమ్మలను ఒకచోట చేర్చుకొని. చిన్న పెద్ద తేడా లేకుండా బతుకమ్మ పండుగ ను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ఆకర్షణీయంగా అలంకారంగా పేర్చిన బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను మహిళలకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దింటి మల్లేష్, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ తో పాటు బర్ల రవి , పురోహితులు జగదీశ్వర్, సప్తగిరి, లక్ష్మి, నాగమణి, సౌజన్య, దేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకులు అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి...!!!

- నాయకులకు అనుకూలంగా రాని రిజర్వేషన్లు
- సమచూచిక ఆలోచనలో పలు పార్టీల ప్రజా నాయకులు






**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట సెప్టెంబర్ 30**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని పలు పార్టీల ప్రజా నాయకుల కు అనుకూలమైనటువంటి రిజర్వేషన్లు రాకపోవడంతో నాయకులు రానున్న స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల్లో ఆయా పార్టీల నాయకులు సానుకూల స్పందనతోనే ప్రచారాలు కొనసాగించవచ్చునని పలువురు ఊహాగానాలను వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయి మూడవసారి సర్పంచ్ ఎన్నికలు ఆలస్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడంతో కూడా అటు నాయకులను ఇటు ప్రజల్లోను కూడా ప్రభుత్వంపై విసుగులోనే ఉన్నారని తెలంగాణప్రజానీకం అనుకుంటున్నారు గ్రామంలోని ఎటువంటి సమస్య వచ్చిన ప్రథమ వరుడైనటువంటి గ్రామ సర్పంచ్ లేక రెండు సంవత్సరాల నుండి పైననే భారం పడిందని పైననే భారం పడిందనికాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన రెండు సంవత్సరాలు సాగించిందని ఎట్టకేలకు సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని తపనతో సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు రావడంతో పలు పార్టీల నాయకులకు అనుకూలంగా ప్రకటించిన రిజర్వేషన్లు రాకపోవడంతో ఆయా పార్టీల నాయకులు పార్టీలకు దూరంగా ఉండటమే కాకుండా రాజకీయం కూడా మానుకొని ఆలోచనలోనే పలు పార్టీల నాయకులు ఉన్నారని చెంపపెట్టుగానే అర్థం అవుతుందని కొందరు అనుకుంటున్నారు గ్రామం అభివృద్ధి చెందాలి అంటే గ్రామ ప్రథమ పౌరుడైనటువంటి గ్రామ సర్పంచ్ కి ఆస్తులు ఉన్నాయా లేవా అనే తతంతువు గ్రామ ప్రజలకు అవసరం లేదని గ్రామ అభివృద్ధి కోసం చేస్తున్నటువంటి పనులను ఎలా చేయాలో అలా చేస్తేనే ఫలానా పనిచేసాము దానికి నిధులుఎంత అవుతుంది అనేది ప్రభుత్వం కేటాయించి నిధులు మాత్రం తర్వాత తీసుకొని ముందస్తుగా అభివృద్ధి పనులను చేపట్టాలి ఆ పనులకు నిధులు చేసి అభివృద్ధి పనులను పూర్తిఅయిన తర్వాతనే వారికి చేసినటువంటి అభివృద్ధి పనుల నిధులు వస్తాయని ఆ నిధులను ముందస్తుగా పెట్టుకొని స్తోమత గ్రామ పరిపాలిక ప్రథమ పౌరుడు సర్పంచ్ పెట్టుకునే స్తోమత ఉండాలని చేసిన అభివృద్ధి పనులకు నిధులు వస్తాయో రావో అనే సందర్భం ప్రస్తుత వాళ్లలోనే కాకుండా గత పరిపాలన కూడా ఇదే తంతు ఉండడంతో స్థానిక సంస్థ ఎన్నికల్లో సానుకూల రిజర్వేషన్లు రావడంతో కూడా గ్రామాల అభివృద్ధి ముందు ముందు ఎలా ఉంటుందో తెలియని పరిస్థితి అయోమయంలో గ్రామ ప్రజలు ఉన్నారని పలువురు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు

# భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీదే..


- తాజా మాజీ కార్పొరేటర్ ను కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**



రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత- రాజు ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి, పార్టీ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను నగునూరి దంపతులు శాలువా కప్పి ఆత్మీయంగా సన్మానించారు. నగునూరి నివాసంలో జరిగిన కార్యక్రమంలో హరీష్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం గురించి కాసేపు పార్టీ నేతలతో చర్చించారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. అయితే ఇటీవల రామగుండం కార్పొరేషన్ జరుగుతున్న అవినీతి వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు చర్చించారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తమవంతుగా పాలకులపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. పదవులు శాశ్వతం కాదని.. ఈ ప్రాంత అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, టీబీజీకెఎస్ కార్మిక నేతలు ఉన్నారు.

# సర్వ మానవాళి పై భఘులా ముఖి దేవి ఆశీస్సులు ఉండాలి





**కరపత్రం ప్రతినిధి దిన పత్రిక మెదక్ నర్సాపూర్**

మెదక్ జిల్లా శివంపేట మంగళవారం శివంపేట మండలం లో కొలువైన శ్రీ భఘలాముఖి దేవి శక్తి పీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డి ఆమె కుటుంబ సభ్యులతో కలిసి పూజలో పాల్గొన్నారు ,దేవీ ఉపాసకులు వెంకటేశ్వర శర్మ వారి రాకను పురస్కరించుకుని అమ్మ వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మ వారి ప్రీతిపాత్రమైన రోజు కావడంతో మంగళవారం శ్రీ భఘలాముఖి దశమ విగ్రహాలను ఆలయం చుట్టూ ఉన్న ఖాళీ , తారదేవి చిన్నమస్థా ,ధూమావతి , షోడశీ,భువనేశ్వరి,భైరవి,మాతంగి,కమలా దేవతా మూర్తుల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి మంత్రోచ్చారణలతో ప్రత్యేకంగా అలంకరించి, ఎమ్మెల్యే సునితారెడ్డి వారి కుటుంబ సభ్యులకు వచ్చినభక్తులకు దేవతా మూర్తుల విశేషాలను తెలియజేశారు,అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితారెడ్డి మాట్లాడుతూ సృష్టిలో వున్న సర్వ మానవాళిపై భగముఖి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలన్నారు,ప్రజలు ఎల్లకాలం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు ఆమె వెంట స్థానిక మాజీ సర్పంచ్ తో పాటు గా నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు ఉన్నారు

## ఆపరేషన్ సిందూర్ పుస్తక ఆవిష్కరణ:

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**



సబ్బని లక్ష్మీనారాయణ సంపాదకత్వంలో వెలువడిన "ఆపరేషన్ సిందూర్" వివిధ రాష్ట్రాల కవులచే తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రచింపబడిన త్రిభాషా కవితా సంకలనంను కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. జాతీయ భావన, దేశ భక్తి, సైనికుల పట్ల గౌరవాన్ని ప్రతిబింబించే ఈ సంకలనం తీర్చిదిద్దబడింది . ఇట్టి సందర్భంగా సంపాదకులు సబ్బని లక్ష్మీనారాయణ ని మంత్రి ఆభినందించారు. ఇట్టి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సామాజిక కార్యకర్త ఉప్పల రామేశం, కవి వెల్మల జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ రూపురేఖలు మారబోతున్నాయి..

- ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 50కోట్లు మంజూరు
- దేవాదుల 3వ దశ 6వ ప్యాకేజీ పనులకు రూ. 1001 కోట్లు మంజూరు
- నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ చేసిన ప్రభుత్వం
- స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి






**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, సెప్టెంబర్ 30**
నాకున్న ఏకైక లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి, ఏకైక ఎజెండా ప్రజల సంక్షేమం మాత్రమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో అవకాశం ఇస్తే ఘనపూర్ ను మున్సిపాలిటీ చేస్తా, నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం జనవరిలోనే మున్సిపాలిటీ చేశానని, మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు తీసుకువచ్చానని వెల్లడించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలలో ఎక్కువ నిధులు మనకే వచ్చాయని తెలిపారు. మనపై ఉన్న ప్రేమతో ఎక్కువ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయ భవనం, టౌన్ హాల్, ఇంటిగ్రెటెడ్ మార్కెట్, సిసి రోడ్లు, డ్రైన్లు, రోడ్డు వెడల్పు వంటి పనులకు 50కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ఈ పనులు అన్నింటిని ఏడాదిలో పూర్తి చేస్తానని వీటితో పాటు 100పడకల అస్పత్రి, డివిజనల్ ఆఫీస్, డిగ్రీ కళాశాల ఏర్పాటుతో ఘనపూర్ మున్సిపాలిటీ రూపు రేఖలు మారుతాయాన్ని పేర్కొన్నారు. దేవాదుల 3వ దశ ప్యాకేజీ 6 పనులను కాంట్రాక్టర్లు చేయలేమని వదిలేసారని దింతో నాలుగు నియోజకవర్గాల పరిధిలో 78వేల ఎకరాలకు సాగు నీరు అందించనున్న ఈ పనులను పూర్తి చేయాలనీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళగానే వెంటనే సవరించిన అంచనాలతో 1001 కోట్ల మంజూరు చేశారని తెలిపారు. దీని ద్వారా జఫర్ గడ్ మండలంలో ఉప్పుగల్ చెరువు, జఫర్ గడ్ పెద్ద చెరువును రిజర్వాయర్ గా చేసుకోబోతున్నామని, ఒక్క జఫర్ గడ్ మండలంలోనే 10వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఏడాది కాలంలో దేవాదుల పెండింగ్ పనులు, గండి రామారం కుడి కాలువ మరియు లిఫ్ట్ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి ఎం కావాలి, ప్రజలకు ఎం చేయాలి అనే ఆలోచనతోనే పని చేస్తున్నాని అన్నారు. నియోజకవర్గ రైతులకు సాగు నీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాని వెల్లడించారు. పనిలేని వారి మాటలు నేను పట్టించుకోనని, నా లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం మాత్రమేనని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని, అందురూ ఒకే పార్టీ వారు ఉంటే అభివృద్ధి సుగమం అవుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో ఏ పార్టీ, ఏ ప్రభుత్వం తీసుకోని సహసోపేత నిర్ణయం సీఎం రేవంత్ రెడ్డి గారు తీసుకున్నారని అన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి, గవర్నర్ గారికి పంపించినట్లు తెలిపారు. బిసిలపై ప్రేమ ఒలకబోసే పార్టీలు బిసి రిజర్వేషన్లకు మద్దత్తు తెలపాలని కోరారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలతో పాటు అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాలని, ఎవరైనా కోర్టుకు వెళ్లినా కేసులు ఉపసంహారించుకోవాలని కోరారు. జనాభా ప్రాతిపదికన అవకాశాలు రావాలని, అనవసరపు మెలికలు పెట్టి బిసిల అవకాశలను దెబ్బతీయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ ఆత్మను ప్రతిబింబించే
# ప్రత్యేక సాంస్కృతిక పండుగ

- తెలంగాణ మహిళల గౌరవం, ఆత్మస్థైర్యం, ఆరాధన అంతా బతుకమ్మలో ప్రతిబింబిస్తాయి





**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, సెప్టెంబర్ 30**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించే పండుగ బతుకమ్మ పండుగ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని వంగాపహాడ్ గ్రామ శివారు లోని చెరువు కట్ట వద్ద నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని మహిళలతో కలిసి ఆడి పాడారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుని శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. సద్దుల బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక ఆత్మను ప్రతిబింబించే గొప్ప పండుగ. మహిళల పూజార్ధత, భక్తిశ్రద్ధలతో నిండి ఉన్న ఈ వేడుక మన సమాజానికి ఒకతాటి, ఐక్యత, ఆనందాలను అందిస్తుంది. ఈ పండుగ ద్వారా ఆడబిడ్డల పట్ల గౌరవం, ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణ సందేశం వెలువడుతుందన్నారు. మన ప్రభుత్వం బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించి ఘనంగా నిర్వహిస్తోంది. గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడ చూసినా పూలతో ముస్తాబు అవుతున్న ఈ వేదికలు మన ఆధ్యాత్మికతకు, సాంప్రదాయాలకు ప్రతీకలని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం, మహిళా శక్తివికాసం కోసం నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. ఈ పండుగల వాతావరణంలో ప్రజల మధ్య సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని కోరుకుంటున్నాను. అందరికీ నా హృదయపూర్వక సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళామణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రూప్-1లో డీఎస్పీగా సెలెక్ట్ అయిన సూరారపు జెసిపాల్ ను సన్మానిస్తున్న టీ-పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్



**కరపత్రం ప్రతినిధి వరంగల్ సెప్టెంబర్ 30**
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని అబ్బని కుంట యాకూబ్ పురా ప్రాంతానికి చెందిన సూరారపు జేసీపాల్ గ్రూప్- 1లో డీఎస్పీగా సెలెక్ట్ అయ్యారు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని, మంగళవారం జేసీపాల్ తల్లిదండ్రులు సూరారపు జాషువా నిర్మల ను, టి పి సి సి కార్యదర్శి మీసాల ప్రకాష్ శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి డిఎస్పీగా సెలెక్ట్ అయిన సూరారపు జేసీ పాల్ ను వారి కుమారునికి ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులను శాలువతో పూలమాలతో సన్మానించినట్లు తెలిపారు. జెసిపాల్ మరింత అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్ సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ గౌస్ ఖాన్ యాకుపుర మజీద్ కమిటీ అధ్యక్షులు మమ్మద్ యూసఫ్ అలీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్ గుండేటి శ్యాం కుమార్ ఠాగూర్ బజరంగ్ సింగ్ పారునంది సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ - మొహర్ వాణి దంపతులు







**కరపత్రం ప్రతినిధి వరంగల్, సెప్టెంబర్ 30**
సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని, సోమవారం వరంగల్ నగరంలోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక సద్దుల బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ –మెహర్ వాణి దంపతులు పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మెహర్ వాణి తోటి ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడి, మహిళల సాంప్రదాయ పాత్రను ప్రతిబింబిస్తూ పండుగ వైభవాన్ని మరింతగా పెంచారు. పూల పరిమళాలు, సాంప్రదాయ గీతాలు, ఆటపాటలతో ఆలయ ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది. అనంతరం నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక. ఇంటికి శాంతి, సమాజానికి ఐక్యత, దేశానికి సంస్కృతిని నిలబెట్టేది మహిళలే. మహిళలు ఉన్నచోట ఆనందం, శాంతి, సంపదలు నెలకొంటాయి. మహిళల పాత్రను గౌరవించే పండుగ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక మహోత్సవం మాత్రమే కాదు, సమాజానికి స్ఫూర్తిదాయకం కూడా" అని అన్నారు. అలాగే భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో వరంగల్ నగరంలోని ప్రతి ఇంటిలో సౌభాగ్యం, సిరిసంపదలు నిండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వరంగల్ పరిసర ప్రాంతాల్లోని ఆడపడుచులు, భక్తులు పాల్గొన్నారు.

## చిర్ర రాందాస్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**కరపత్రం ప్రతినిధి/చీఫ్ బ్యూరో, సెప్టెంబర్ 30**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చిర్ర అశోక్ గౌడ్ తండ్రి చిర్ర రాందాస్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు మంగళవారం వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట డివిజన్ అధ్యక్షుడు ఏనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్ రైతు రాజు, చిర్ర నరేష్ గౌడ్, చిర్ర రాము గౌడ్ కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, దేవరకొండ అనిల్, మట్టెడ భరత్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, సెప్టెంబర్ 30**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ పరిధిలోని భీమారాం గ్రామానికి సంగాల సరోజనగారు సోమవారం గుండెపోటు మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మంగళవారం వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొండపలక మణెమ్మ నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదే విధంగా ప్రమాదవశాత్తు కాలు విరిగిన సంగాల థామస్ ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మార్క రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దేవి నవరాత్రుల సందర్బంగా ఎంజీమ్ ఆసుపత్రి లో అన్నదాన కార్యక్రమం



**కరపత్రం ప్రతినిధి/వరంగల్ సెప్టెంబర్ 30**
వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో దేవి నవరాత్రుల సందర్భంగా ఎంజీఎం పనిచేస్తున్న సానిటేషన్ కార్మికులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా టీఎన్జీవోఎస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ 3 డివిజన్ కార్పొరేటర్ జన్ను అనిల్, 24 డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట శిరీష్, ఎంజీఎం ఆర్ ఎం ఓ డాక్టర్ శశి కుమార్, 11 డివిజన్ కంటస్ట్ కార్పొరేటర్ గన్నారపు కమల్, ఎంజీఎం, ఎం ఆర్ డి సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ ఆరేపల్లి బిక్షపతి, ఎంజీఎం యూనియన్ నాయకులు తుల సుధాకర్, రేణిగుంట్ల నెల్సన్, నవీన్ల సంపత్, సిహెచ్ రంజిత్, గొర్రె నాగరాజు, మంజుల, సరిత, జ్యోతి, జానకి, పుష్ప, ఇంద్ర, స్వరూప, శ్యామ్ వీరస్వామి కార్మికులు పాల్గొన్నారు.

## గౌడ కులస్థులకు కేటాయించిన వైన్ షాప్ లలో బినామీ లు టెండర్లు వెయ్యొద్దు

- బినామీలు టెండర్లు వేస్తే దుకాణాలు నడవకుండా అడ్డుకుంటాం
- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, సెప్టెంబర్ 30**
వరంగల్ ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వం గౌడ కులస్తులకు కేటాయించిన 15% శాతం రిజర్వేషన్ వైన్ షాప్ లలో ఇతర కులస్తులు బినామీ పేర్లతో టెండర్లు వెయ్యోద్దని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కోరారు. మద్యపానీయము అమ్మడం గౌడ కులస్థుల కులవృత్తి అని, దీనిని గుర్తించిన గత ప్రభుత్వాలు వైన్ షాప్ లలో గౌడ కులస్థులకు 15% రిజర్వేషన్లు కేటాయింరాని, దీనిని జీర్ణించుకోలేని అగ్రవర్ణాలు, బడనాయకులు గత సం. బినామీ పేర్ల మీద వైన్ షాప్ లకు టెండర్లు వేసి దుకాణాలను దక్కించుకొని లాభాలు గడించారు అని అన్నారు. ఇప్పుడు జరుగుతున్న టెండర్ లలో గౌడ కులస్థులకు కేటాయించిన వైన్ షాప్ లలో బినామీలు టెండర్లు వేస్తే అడ్డుకుంటామని, అడ్డదారిలో బినామీల పేర్ల మీద ఇతర కులస్థులు వైన్ షాప్ లు దక్కించుకున్న నడవకుండా చూస్తామని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు.